సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



తాటిచెట్లపాలెంలో కె.కె.రాజుకు విజయ తిలకం దిద్దుతున్న మహిళ

- మళ్లీ ఆయననే ముఖ్యమంత్రిని చేసుకుందాం
- ఆశీర్వదించండి.. అండగా ఉంటా...
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

తాటిచెట్లపాలెం: రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తున్న రథ సారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని, ఇదే లక్ష్యంగా ముందుకు సాగుదామని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 42వ వార్డులో గురువారం సాయంత్రం పార్టీ నాయకుడు ఆళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాటిచెట్లపాలెం సాక్షి గణపతి ఆలయం, శివాలయం వీధి, రైల్వే న్యూకాలనీ, మసీదు వీధి, అక్కయ్యపాలెం మూడు గుళ్ల ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఇంతవరకు జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతీ ఒక్కరూ పూర్తి మద్దతు ఇచ్చి, అత్యధిక మెజారిటీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



42వ వార్డులో స్థానికులకు కరపత్రం అందించి ఓటు అభ్యర్థిస్తున్న కె.కె.రాజు



శివాలయం వీధిలో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

అడుగడుగునా ఘన స్వాగతం

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు అడుగడుగునా హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎన్నికల పరిశీలకుడు బాణాల శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎస్.ప్రసాద్, నాగమణి, రాయుడు శ్రీనివాసరావు, విశాఖ జిల్లా గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ, ఆళ్ల శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

సీతమ్మధార: జీవీఎంసీ 23వ వార్డు ప్రియదర్శిని కాలనీలో గురువారం వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కాలనీ పెద్దలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్కరి సంక్షేమానికి అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కె.కె.రాజు అభ్యర్థించారు. కార్యక్రమంలో మొల్లి అప్పారావు, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, బాక్సర్ రాజు, గుడ్ల అశోక్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



ప్రియదర్శిని కాలనీలో స్థానికులకు సంక్షేమ పాలనను వివరిస్తున్న కె.కె.రాజు

24 మంది అభ్యర్థులు.. 47 నామినేషన్లు

చివరి రోజు 14 నామినేషన్ల దాఖలు



ఆర్వో అఖిలకు నామినేషన్ పత్రాలను అందిస్తున్న జైభారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణ

సీతమ్మధార: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు ఉత్తర నియోజకవర్గ అసెంబ్లీకి 24 మంది అభ్యర్థులు 47 నామినేషన్లు వేశారు. చివరి రోజు గురువారం 14 నామినేషన్లు దాఖలయ్యాయి. జైభారత్ నేషనల్ పార్టీ నుంచి వెంకటలక్ష్మీనారాయణ వాసగిరి 2, జైభీమ్ భారత్ పార్టీ నుంచి కర్రిమ్ మమత 1, ఇండిపెండెంట్‌గా బొడ్డు వరాహ సత్యశ్రీనివాస్ 1, చింతల మల్లికార్జునరావు 1, ఈశ్వర వీరభద్రాచారి కోనేటి 1, చప్పా రాముడునాయుడు 1, యలమంచిలి సాహితి 1, బీజేపీ నుంచి పి.విష్ణుకుమార్‌రాజు 2, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి రామారావు లక్కారాజు 2, బహుజన సమాజ్ పార్టీ నుంచి పెద్దాడ కనకమహాలక్ష్మి 1, సమాజ్ వాది పార్టీ నుంచి గుంపుల శరత్ బాబు 1 చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. వీరంతా తమ నామినేషన్ పత్రాలను సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఉత్తర ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డి.అఖిలకు అందజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మురళీనగర్: మర్రిపాలెం సెక్షన్‌లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. మహారాణి వీధి, మర్రిపాలెం మెయిన్ రోడ్డు, రైల్వే క్వార్టర్స్, గవర వీధి, గొల్ల వీధి, రాణాప్రతాప్ నగర్, శ్రీనివాస్ నగర్, హుస్సేన్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

క్లుప్తంగా

షిర్డీసాయి మందిరంలో అన్నదానం



అన్నప్రసాదం వడ్డిస్తున్న కె.కె.రాజు

సీతంపేట: అక్కయ్యపాలెం పాలబూత్ సెంటర్‌లోని షిర్డీసాయిబాబా మందిరంలో గురువారం మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, రేవతీరావు, సంపంగి శ్రీనివాసరావు, అంబటి శైలేష్ పాల్గొన్నారు.

టెన్త్ టాపర్‌కు అభినందన



హేమంత్‌ను సత్కరించి అభినందిస్తున్న కె.కె.రాజు

మర్రిపాలెం: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సత్కరించి అభినందించారు. 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-8లోని బాలభాను విద్యాలయం విద్యార్థి హేమంత్ కుమార్ 596 మార్కులు సాధించి టాపర్‌గా నిలవడంతో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి కె.కె.రాజు విద్యార్థిని గురువారం శాలువాతో సత్కరించారు. మంచి విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. హేమంత్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులవ్వాలని ఆకాంక్షించారు. పి.సునీత, ఎం.లక్ష్మి, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముత్యమాంబకు పూజలు

కంచరపాలెం: గవర కంచరపాలెం ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారి మారువారం పండగను గ్రామాభ్యుదయ సంఘం గ్రామాధ్యక్ష, కార్యదర్శులు దాడి సూర్యఅప్పారావు, మళ్ల శంకరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచే అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం

తాటిచెట్లపాలెం: సంక్షేమ సారధి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ సహకరించాలని వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కోరారు. 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం సాక్షి గణపతి ఆలయం వద్ద వివిధ సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఎమ్మెల్యేగా తనకు, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీకి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ జగన్‌ను బలపరిచేలా తమ సామాజిక వర్గాలకు తెలియజేయాలని కె.కె.రాజు కోరారు. పరదేశమ్మ ఆలయ సంఘం, మరో నాలుగు సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు జి.వి.రవిరాజు, కె.వి.ఎన్.శశికళ, ఆళ్ల శివగణేష్, అంబటి శైలేష్, దుప్పలపూడి శ్రీనివాసరావు, దాడి శ్రీనివాసరావు, బొడ్డేటి గంగామహేష్, బాకి శ్యామ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

జీఆర్పీ అదుపులో గంజాయి రవాణాదారుడు

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నిందితుడిని, గవర్నమెంట్ రైల్వే పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలిలా.. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో ఎస్‌ఐ కె.శాంతారాం తన సిబ్బందితో కలిసి విశాఖ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారాల్లో గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. బిహార్‌కు చెందిన సోనుకుమార్ అనే వ్యక్తి బ్యాగును తనిఖీ చేయగా.. దానిలో అక్రమంగా రవాణా చేస్తున్న 9 కేజీల గంజాయి గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. ఇతడిని అదుపులోకి తీసుకుని, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు జీఆర్పీ ఎస్‌ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో నాయకుల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సీతమ్మధార: జీవీఎంసీ 45వ వార్డు సింగాలమ్మ పురానికి చెందిన పలు పార్టీల నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈమేరకు గురువారం ఆ పార్టీ భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు(అవంతి)ను సీతమ్మధారలోని ఆయన నివాసంలో కలిశారు. ముత్తంశెట్టి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగిరేలా, అవంతి శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా బాధ్యతతో పనిచేస్తామని హామీ ఇచ్చి, ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ నుంచి పోటీ చేస్తున్న గంటా శ్రీనివాసరావు ఏనాడు ప్రజలకు తన ముఖాన్ని చూపించ లేదన్నారు. గంటా పాలనలో కబ్జాలమయం, టీడీపీ నాయకులు, కార్యకర్తలే బాగుపడతారన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నారాయణ' ప్రభంజనం

సీతమ్మధార: జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు మరోసారి విజయకేతనం ఎగురవేసినట్లు ఆ సంస్థ డీజీఎం హనుమంతరావు, డీన్ జి.రామలింగేశ్వరరావు తెలిపారు. ఆశీలమెట్టలోని కార్యాలయంలో మాట్లాడుతూ ఆల్ ఇండియా ఫలితాల్లో వివిధ కేటగిరీల్లో తమ విద్యార్థులు 2, 12, 26, 29, 38, 41, 51, 103, 105, 129, 132 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఓపెన్ కేటగిరీలో చింటూ సతీష్‌కుమార్ 8వ ర్యాంకు, మజ్జి రిషివర్ధన్ 69, యలమంచిలి హర్షవర్ధన్ 267, అల్లు హేమంత్ 277, మచ్చా బాలాదిత్య 294, దాకి మాధవరావు 373, పిల్లా సృజన నారాయణ 649, మరాడాన భానుప్రకాష్ 820 ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.



జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

60 మందికి వైద్య పరీక్షలు



వైద్యులను సత్కరిస్తున్న నిర్వాహకులు

మురళీనగర్: మురళీనగర్ వనిత భవన్‌లో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 60 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు శ్రీనివాసులు రెడ్డి, కార్తీక్ వైద్య పరీక్షలు చేసి బ్రెస్ట్ స్కానింగ్ మామోగ్రఫీ, ప్రొస్టేట్, థ్రోట్, సర్వేల్ క్యాన్సర్ వంటి వ్యాధులపైఅవగాహన కల్పించారు. అనంతరం వైద్యులను నిర్వాహకులు సత్కరించారు. డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ రంగారావు, క్యాబినెట్ కార్యదర్శి బి.సత్యనారాయణ, వనితా వాకర్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు జె.ఉమాదేవి పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు శిక్షణ

సీతంపేట: యాసీన్ హజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం షాదీఖానాలో గురువారం హజ్ యాత్రికులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మౌలానా ఖుర్షిద్ ఆలమ్ శిక్షణ ఇచ్చారు. హజ్‌యాత్రలో భాగంగా మక్కా మదీనాలో అవలంభించాల్సిన పద్ధతులు, విధి విధానాలు, డ్రస్ కోడ్(వైట్), చరిత్రాత్మక ప్రదేశాల గురించి వివరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 150 మంది యాత్రికులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎం.డి.అహ్మదుల్లా ఖాన్, రహమతుల్లా బేగ్, ఆర్.ఎ.రజాక్, ఎస్.కె.అహ్మద్ వలి, అహ్మద్ బాషా, షహజాద్ బాషా, మహబూబ్ షరీఫ్, అక్తర్ భాషా పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న మౌలానా ఖుర్షిద్ ఆలమ్

మంచి పాలనకు ఓటేయండి



49వ వార్డులో ప్రచారం చేస్తున్న అల్లు శంకరరావు, నాయకులు



51వ వార్డులో కరపత్రం అందించి ఓటు అభ్యర్థిస్తున్న రెయ్యి వెంకటరమణ

మర్రిపాలెం: వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులను గెలిపించాలని కోరుతూ గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. 49వ వార్డు 225 బూత్ పరిధి ఏఎస్సార్ నగర్‌లో ఉదయం, సాయంత్రం జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ అల్లు శంకరరావు వార్డు నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అభివృద్ధికి తోడ్పడుతూ, మంచి పాలనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

- 51వ వార్డు 253 బూత్ పరిధి కళింగనగర్ పరిసర ప్రాంతాల్లో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ వార్డు నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బొత్స ఝాన్సీ, కె.కె.రాజులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రభుత్వం అందించిన మంచి పాలనను చూసి వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని కోరారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, రాజంరాజు, ఎం.దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్, గణేష్, రాణి, కొండలరావు, వరలక్ష్మి, లత, రత్నం, ధర్మవతి తదితరులు పాల్గొన్నారు.
- 53వ వార్డు మర్రిపాలెం, శ్రీహర్షనగర్, ఎఫ్‌సీఐ కాలనీల్లో కార్పొరేటర్ బర్కత్ అలీ, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బలపరిచిన బొత్స ఝాన్సీ, కె.కె.రాజులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మరింత అభివృద్ధికి ఫ్యాన్‌కు ఓటేయండి

సీతంపేట: వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతుగా పార్టీ 44వ వార్డు నాయకుడు బాణాల తరుణ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 83 బూత్ పరిధి ముస్లిం తాటిచెట్లపాలెంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు. నియోజకవర్గంలో, వార్డులో కె.కె.రాజు చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా బాణాల తరుణ్ మాట్లాడుతూ 44వ వార్డులో సుమారు రూ.15 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, స్కూల్, సామాజిక భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు అభివృద్ధి చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కె.కె.రాజును, ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు హబీబ్, బషీర్, కాయల రామారావు, వెంకీ, ఇజ్జు సీతారాములు, ముస్తఫా, కన్నా, పోలిరాజు, సత్యనారాయణ, సోఫియా, త్రినాథ్ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన జగనన్నతోనే సాధ్యం

కంచరపాలెం: పేదరిక నిర్మూలన జగనన్నతోనే సాధ్యమని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ అన్నారు. 46వ వార్డు తాటిచెట్లపాలెం, కైలాసపురం కస్తూరినగర్, శాంతినగర్ కొండవాలు ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండుటెండను సైతం ఆయన లెక్క చేయకుండా కొండవాలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కస్తూరినగర్‌లో దివ్యాంగులు, వృద్ధులతో సమావేశం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. వార్డు నుంచి అత్యధిక మెజారిటీతో ఓటింగ్ చేయాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులను గెలిపించాలని కటుమూరి సతీష్ కోరారు. కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వసంతల అప్పారావు, బి.గోవింద్, కె.చిన్నా, నర్సింగరావు, రామారావు, కె.లావణ్య, కె.శ్రీను, బొట్టా రాజు, వరలక్ష్మి, దేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కె.కె.రాజును గెలిపించండి

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెం, సత్యం జంక్షన్ ప్రాంతాల్లో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజును గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించిందన్నారు. మాజీ కార్పొరేటర్ జి.వి.రమణి, జేసీఎస్ కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి, వార్డు అధ్యక్షుడు గుడ్ల అశోక్‌రెడ్డి, నీలాపు కామేశ్వరరెడ్డి, గుజ్జు లోకేష్‌రెడ్డి, నక్క అప్పలరెడ్డి, బోర రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



46వ వార్డులో దివ్యాంగులు, వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న కటుమూరి సతీష్



53వ వార్డులో కరపత్రాన్ని అందిస్తున్న బర్కత్ అలీ, గుజ్జు వెంకటరెడ్డి



44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలో ప్రచారం చేస్తున్న బాణాల తరుణ్



సత్యం జంక్షన్ రోడ్డులో ప్రచారం చేస్తున్న సాడి పద్మారెడ్డి, జి.వి.రమణి

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం

తాటిచెట్లపాలెం: పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పిలుపునిచ్చారు. జీవీఎంసీ 42వ వార్డులో పార్టీ నాయకుడు ఆళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైల్వే న్యూకాలనీ ఆర్చి వద్ద వాసుపల్లికి భారీ గజమాలతో పార్టీ శ్రేణులు ఆహ్వానం పలికారు. ప్రతి ఓటరును ఆయన వ్యక్తిగతంగా కలిసి ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించి సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు తెలిపాలని కోరారు.

అవగాహనతోనే మలేరియా నివారణ

సీతంపేట: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. అక్కయ్యపాలెం ఎన్జీజీవోస్ కాలనీలోని విద్యుత్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుదీర్ ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా మలేరియా జ్వరాల సంఖ్య బాగా తగ్గుముఖం పట్టిందన్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలను వ్యాప్తి చేసే దోమలు మంచినీటిలో పెరుగుతాయని, వారానికి ఒకరోజు డ్రైడే పాటించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని తెలిపారు. దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీలు, హెల్త్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



49వ వార్డులో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి, ఏఎన్‌ఎంలు, సిబ్బంది

49, 53 వార్డుల్లో మలేరియాపై అవగాహన

మర్రిపాలెం: జీవీఎంసీ 49వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ కె.పి.నాయుడు ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది మలేరియా లక్షణాలపై రోగులకు అవగాహన కల్పించారు. మలేరియా దోమకాటు ద్వారా ప్రబలే జ్వరాల కోసం వివరించి జాగ్రత్తలు తెలుపుతూ సూచనలిచ్చారు. 53వ వార్డు శివనగర్ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మలేరియాపై అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు.

విస్తృతంగా వాహనాల తనిఖీలు

సీతమ్మధార: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం సీతమ్మధార అల్లూరి సీతారామరాజు జంక్షన్ తదితర ప్రాంతాల్లో స్టాటిక్ సేవలర్-1, జీవీఎంసీ జోన్-3 రెవెన్యూ ఆఫీసర్ కె.హైదిరాజు, ద్వారకా స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జె.సురేష్‌కుమార్‌లు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాలపై నంబర్‌తోపాటు వాహనదారుడి పేరు నమోదు చేసుకున్నారు. ప్రయాణ వివరాలు సేకరించారు.



అల్లూరి జంక్షన్ రోడ్డులో కారును తనిఖీ చేస్తున్న పోలీసులు